# పొలిమేర

## అయ్యల సూర్యప్రకాశరావు

మా ఆవిడకు, నాకూ మిగిలింది ఒకే ఒక కోరిక. సంవత్సర ఆరంభంలోగాని, అంతంలోగాని అతి వినోదంగా గడపాలి జనవరి ఒకటినగాని, డిశంబరు ఆఖరుతేదీనగాని, ముఖంలో ముడుతలు, కళ్ళక్రింద చిట్టి సంచులు ఏర్పడిపోయినై. తనువులు తూకాన్ని పెంచుకున్నాయ్. పొరపాటున ఎవరైనా "తాతగారూ!" అని నవ్వుపిలిస్తే కళ్ళు చింతనిప్పులు అవుతున్నాయ్ ఆమెను 'మామ్మగారూ!' అని పిలిస్తే మిగిలిన దంతాలు నూరడం వినొచ్చు. డిశంబరు ఆఖరి రోజు పెంటపాడులో గడపాలని తెగించి తీర్మానించుకొన్నాం. అది నా షడ్డకుని ఊరు. మా ఆవిడ మూడవ చెల్లెలు ఊరు. వడ్డిస్తూ ముఖంలో సెగలూ, పొగలూ విసరడం చేతగాని ఇల్లాలు. మా చుట్టాల్లో, కొంతమంది మహిళలున్నారు. చుట్టం చూపుగా వెళితే, అది మొక్కుబడిగా తీసుకొని, ముఖం రవ్వాలించి, నిప్పురవ్వలు వెదజిమ్ముతూ వడ్డిస్తారు. పంకలు పెట్టి కుక్కల్ని, పిల్లల్ని ద్వంద్వార్థంతో తూలనాడతారు. ఆ ఆతిథ్యం కన్నా 'మాతా! కబళం తల్లి' అని ఆకలి తీర్చుకోవడం మహానందం. పెంటపాడు ఎందుకు ఎంచుకున్నామో ఇక చెప్పనవసరం లేదనుకుంటాను. అక్కడ ఆ దంపతులు, వారిసంతానం మనుష్యులు వడ్డిస్తారు. ఆప్యాయతని పిస్పుగా పరుస్తారు. అదీతేడా.

హైద్రాబాద్ నించి విజయవాడ ఒక పనిమీద వచ్చాం. సంవత్సరాంతం పెంటపాడులో గడపాలి. విజయవాడ రైలుస్టేషన్ ఇద్దరం రిక్షాదిగాం. సామానుచూసి పోర్టర్ వచ్చాడు. స్టేషన్‌లో బండి సిద్ధంగా ఉంది. 'వైజాగ్గా అమ్మగారూ!" పోర్టర్ తలకి తువ్వాలు చుట్టుకొంటూ అడిగాడు.

'ఏకెలా కనబడుతున్నాం! వైజాగ్ దాకా రాలేదు మా దశ' సుబ్బులు కస్సుమంది 'కాదమ్మా! ఈ బండి అక్కడి దాకానే నడండి' పోర్టర్ బితుకు బితుకు మా ఆవిడ వంక మాస్తూ, బెరుకుగా అన్నాడు.

"తాడేపల్లిగూడెం ఆపదా?" నేను గలుగ జేసుకున్నాను.

"రామ రామ మీ చేదస్తం ఇంత ముదిరిపోయిందేం? ఆపకపోతే తాడేపల్లి గూడెం టిక్కెట్టు ఎందుకిస్తాడూ? మీ వాలకం చూసేవాడు వైజాగ్గా అని అడుగుతాడు? సరే! పోర్టరూ సామాను తీసుకో నాయినా"

రిక్షావాడికి డబ్బు లిచ్చింది. పోర్టర్ సామానుతో నడుస్తున్నాడు. ప్లాట్‌ఫారం మీద ట్రయిన్ కదుల్తోంది.

'అమ్మో. ట్రయిన్ కదలిపోతోందండీ! వెధవ రిక్షావాడు రిక్షాలో మనసామాను పెడుతూ తుమ్మినప్పుడే అనుకున్నాను' సుబ్బులు ఆయాసపడుతోంది.

"కంగారు పడకండమ్మా తొందరలేదు. అదిప్పుడెక్కడ కదిలింది? నెత్తిమీదసామాను సర్దుకుంటూ పోర్టర్ గ్యారంటీ ఇచ్చాడు.


"కదుల్తోనేఉంది. అదెక్కడికి కదులుద్దీ అంటావేం? మేమిదే ట్రయిన్ మాద్దం అనుకున్నావా?" సుబ్బులు ముఖాన్ని కారుతున్న చెమట ధారలు పవిటతో అద్దుకుంటూ నడక ఆపలేదు. ఆ మాటలు చంద్రకోల చురకల్లా తగిలేయి కాబోలు పోర్టరు నడకలో వేగం పెంచాడు. మాకు కాస్త దూరమయ్యాడు.

"ఎందుకు వర్దినే వాళ్లే కసురుకుంటావ్?" ఈ మాటలైనా అర్థబెదురుగా అన్నాను. "ముందు కదలండి. కుడికాలు తొడుసుపోయి, నాదా ఊడిపోయిన ఎద్దునడకా మీరుమా ఇది నా నెత్తిమీద కలంరాయి దెబ్బ. మళ్ళీ కిక్కురు మనలేదు. ఇద్దరం కదిలే ట్రయిన్నే ఎక్కాం. పోర్టరు మా ఇద్దరి బ్యాగులు సీటు కాళీ ఉన్నచోట ఉంచి, చూస్తూనిలుచున్నాడు. సుబ్బులిచ్చిన రెండురూపాయలు నోటుని చాతు వరిశీలనగా చూస్తున్నాడు. "ఏమండోయ్! కొంపకొల్లేరైపోయింది. ఏమిటా జారిపడిందనుకున్నాను" అని సుబ్బులు చిద్యుత్తు మాటలో కొలబడింది.

"ఏమిటి? ఏమైయ్యింది?" ఆతృతగా అడిగేను.

"నా కళ్ళజోడు ప్లాట్‌ఫారం మీద జారిపడింది."

ప్రక్కప్లాట్‌ఫారమే లెండి. అమ్మా ప్లాట్‌ఫారం
పీ: పడిందా? ప్లాట్‌ఫారం ప్రక్కన గోతిలో
వ: నా?" పోర్టర్ సవినయంగా అడిగేడు.
ప్లాట్‌ఫారం మీదకాదు. క్రిందే పడింది.
వ: ందారిది మొన్ననే మూడొందలు వదిల్చింది."
క్రిందపడితే ఉంటుది లెండి. ప్లాట్‌ఫారం మీదైనా
ఉ రనుకోండి" పోర్టర్ సందేహిస్తూ అన్నాడు.
ఉంటుందా?" ఆనందాన్ని వెలిబుచ్చుతూ
అ: ను.
తొక్కేసి ఉంటుందండి" పోర్టరు నిర్వికారంగా
అ: ను.
అఘోరించినట్టే ఉంది" సుబ్బులు వాణి
ఓ ట్టుగా అంది.



'అమ్మా! ఈ బండి ఈలైను మీద ఇంకో
పో: ంట ఉంటది. మీ కళ్ళజోడు దొరికితే తెస్తాను."
పో: పరుగు పరుగున వెళ్ళిపోయాడు.
ుబ్బులు దొంగకి నిలువు దోపిడీ ఇచ్చిన వదనంతో
మ ంగా ఉంది. నేను సామానుని మా కాళ్ళదగ్గరికి
లో ని కూర్చున్నాను.
ట్రయిన్ ఇంకోప్లాట్‌ఫారం మీదికి
తె: మకోలేదు. తాడేపల్లిగూడెం
వ: పోతోందనుకున్నాను. మీరూ ఉన్నారెందుకూ?
పో: ల్లో ఒకరు. ముందే కనుక్కుంటే తొందరగా
న: రాన్నికాదు. కళ్ళజోడు ప్లాట్‌ఫారం పరం
చే: య్నికాడు".
ఇష్టం తప్పినట్టు నోరు పారేసుకోకు. కళ్ళజోడు
జా షించింది మళ్ళు. లేపు మళ్ళీ కళ్ళజోడు ఖర్చు
ఖ: ాల్చింది నేను. అర్థం పర్థం లేకుండా వాగకు.
" ోడంటే మాటలా? మూడొందలైయ్యిందని
అ: ముడసనిద్దుర విన్నాను. కళ్ళజోడు మీతే
వే: ంచినా. ఇప్పుడంపోతలడేగిరా! కళ్ళంటే



లేవట్టేగదా! ఆమె అన్నందుకు బాధపడితే ఎలా?" నా ప్రక్కనే కూర్చున్న ఒక పొడుగాటి జిరాఫీ[..]డీ మాటలన్నాడు. ఇందులో వాడిచాక్యం అర్థరహితం. పైగా వాడిగొంతుకర్ణకఠోరం. రెండు తుప్పు పట్టిన పీపారేకు డబ్బాలు ఒకదాని మీద ఒకటి బలంగా రాపాడించినంత. కళ్ళజోడు పోయి క్రుంగిపోయి వున్నాను. కలియబడి తందామనుకున్నాను వె[..]. చెమటలు పట్టిన ఆమె ముఖం మీద కళ్ళ[..]డు ఏలవరని ముందే కనుక్కొని ఉండవలసింది [..]. జిరాఫీగాడు నా ముఖంలోకి చూస్తూ అ[..]. అదుముచూసి ఈవేధన అగ్గిలో [..]ం పోస్తున్నాడనిపించింది.

"పోన్లెండి. ఆమెముఖానికి చెమటలు పట్టిం[..], లేని మీ జుట్టు మీ కళ్ళని కప్పడం [..]టే గమనించవలసి లేదు. కళ్ళజోడుపోయి [..] రోదిస్తావుంటే, కందిరీగ కుట్టినట్టు మీ పోట్లే [..]? కాస్తేపు మిమ్మ మీరు మాసుకోండి' అన్నాను. ఈలోగా కళ్ళల్లో పడ్డ తనజుట్టునిపైకి ఎగదోశాడు.

'కందిరీగ అని నన్ను అనడం అంత సులువుగాదండి కళ్ళజోడు లేకుండా క్షణం ఉండడం ప్రక్క ఆసామికి నా మాటలు చెప్పుకుట్టినట్టు యుంటుంది. కోపంతో వాడిగొంతు ఇత్తడివళ్ళెం అటకమీదనించి గచ్చుమీదికి పడ్డట్టుంది. సుబ్బులు ముఖంలో వెలుగుతగ్గి, ప్లాట్‌ఫారంవైపు తిరిగింది. పోర్టర్ రాక ఆశిస్తున్నాయి ఆమెకళ్ళు. క్రింద ఉంచిన మా సంచులు పైనున్న లగేజి బల్లమీది కెక్కించడానికి లేచాను. ఈలోగా మా ఆవిడ ఎప్పుడు ముందుకు జరిగిందో గమనించి చావలేదు నేను. ఆ ప్రక్కనున్న జిరాఫీగాడి జేబులోకి చెయ్యిదూర్చింది. ఇది నాకంట బడింది. గుండెతెగి గర్భకోశంలో పడింది.

'ఏమిటి నువ్వు చేసేపని!' కంగారు పడి అడిగేను.

'కళ్ళజోడు మీ చొక్కాజేబులో ఉంచి పరేపకం అనుకున్నారేమోనని'

'ఇంకొనవసరం పేంట్‌జేబులో ఉంచానని వెతికావు కాదు. నీతో పరిచయం ఒకటా? నీవు చేసే ఉపద్రవాలు నాకు తెలియకపోతేగా?' ఆ ఇద్దరిమధ్యా రభీలుస కూలబడ్డాను. 'ఆ కళ్ళజోడు ఇంకా దొరక్కుండా ఉందంటారా? ఆక్టికల్స్‌లో ప్రైస్ అమ్ముకుంటే కనీసం ఓ ఏభైవస్తాయి' రేకుమీద మేకేసి గోకిన గొంతుగాడు అందుకున్నాడు. 'ఈ ట్రయిన్‌లో ఎక్కడా చోటులేనట్టు ఆ పోర్టర్ మనల్ని ఇక్కడికి చేర్చాడు అంది'' సుబ్బులు. వాడు ప్రైస్ అమ్ముకున్న ఏభైవస్తాయన్నమాట ఆమెకి ఫలించలేదు.

'మీరు తాడేపల్లిగూడెంలో ఎన్నాళ్ళుంటారండి?' సుబ్బులు అన్నమాటల్లోని నిగూఢత తెలిస్తే, వాడు ఈ ప్రశ్నవేయ్యకపోను'

'తాడేపల్లిగూడెం కాదు. పెంటపాడు మా చెల్లెలుగారింటికి. రేపు రాత్రికి గౌతమెక్కి జనవరి ఒకటికి హైదారాబాద్‌లో ఉండాలి. ఆరోజు మా మావగారి తద్దినం' అంది. 'ఇప్పుడు నాది' అన్నాను. ప్రక్కఆసామి నవ్వేడు. రేకుకట్టుమీద రాళ్ళురవ్విన శబ్దం అది.

## పూజా బెటర్



పూజాబేదీ కి అందమైన 'బాడీ'యే కాదు. తెలివితేటలు కూడా ఉన్నాయి. ఇటీవల దూరదర్శన్ కిచ్చిన ఇంటర్వ్యూలో తను గడ గడ నాగేష్మా మధ్యలో 'చిట్టెమ్మ మొగుడు' లో చెప్పిన కొన్ని డైలాగులు తప్పుల్లేకుండా చెప్పడం ఆశ్చర్యకరమైన విషయం.

తన్పైపుడూ మ్యాల్ వచ్చేవి చెప్పాంటే 'గ్యాప్' అనుకునే వారంతా ఈ డైలాగ్స్ గుర్తు పెట్టుకొని మరీ చెప్పడం మాత్రే ఇంటెలిజెంట్ అనక తప్పదు. తెలుగు ప్రేక్షకుల అనాయితీ ప్రకారం ఉత్తరాది తారయిన మధుబాలకు వీరాజనాలు పట్టడంలో తప్పు లేదు. కానీ, ఆమె మాత్రం ఫిల్మ్‌ఫేర్ అవార్డుల్లో దక్షిణాది చిత్రాలకు అవార్డులను ప్రకటించమంటే 'సీతారామయ్యగారి మనవరాలు' కు మూడుసార్లు 'సీతారామయ్యగారి మనుమలు' అని చదివింది స్టైలుగా!




ఒకళ్ళ విచారం మరొకరికి వినోదమే. లోకమే అలా పెట్టింది' ఈ సారి సుబ్బులు ఎంతో ఉద్వేగంగా అంది.

'ఆమె బాధపడ్డారంటే తప్పేముంది చెప్పండి. రోజులు ఎలా ఉన్నాయ్? బాత్ సెవ్‌లో రీఫిల్ వేయించుకోలేకపోతున్నాం. కళ్ళజోడు వేయించుకోవాలంటే ముక్కలు రాల్తాయి." ఈ జిడ్డవరం గాదు వరిత్తేవాలు, కళ్ళజోడు దొరక్కపోయినా బెంగలేదనిపించింది.

"పోరొత్తితే పన్ను రాల్తాయ్ దొంగముండాకొడకా' అందామనిపించింది. కంపార్టుమెంటులో చాలా మందికి మా సంఘటన 'హిస్‌లోగ్' అంత మ్యార్తినిచ్చింది. మధ్యమధ్య వాళ్ళు యిక యికలు పకపకలు వినిపిస్తున్నాయి. రైళ్ళల్లో టి.వీలు ఏర్పాటు చేస్తే వాళాంటి వాడికి ఈ దుస్థితి తప్పేది.

పోర్టర్ రావడం మేము గమనించలేదు.

'ఈ కళ్ళజోడు మీదేనేమో చడండమ్మా' అని అన్నాడో లేదో మా ఆవిడ వాడి చేతిలో కళ్ళజోళ్ళ అమాంతం పెలుడి లాక్కుంది.

'అరె దొరికిందే యిక అశపడలుకొన్నాను. అని పమిట చెంగుతో తుడిచి కళ్ళకు తగిలించుకొంది. మా ఆవిడ తన పర్సుతీసి వాడికి పారితోషికం యిచ్చి పంపేసింది. అది నాకు ఖరదైన రూపాయినోటులా అనింది. ఎక్కడైనా పగిలిందేమోనని మాసుకొంటోంది. తప్పిపోయిన బిడ్డడు దొరికిన తల్లిముఖంలో సీరు అంత దివ్య తేజస్సుచూశ్ళేదు.

ఎంతిచ్చావ్ పోర్టర్‌కి?' గుసగుస అడిగేను. నాకు ఆమె చెవిలో చెప్పింది చినారేకుగొంతుగ్గాడు ఎందుకో తెక్కలాడిన పక్షిలా రెపరెప లాడిపోతున్నాడు. 'ఇంతకీ పోర్టర్‌కి అక్కయ్యగారు ఎంతిచ్చినట్టూ?' ఇందుకూ వాడి రెప రెప 'రెండు అంది మా ఆవిడ నోరు జారింది వినకడగా ఉంటే యాభైనోటనేది. రెండు ముష్టిరెండా? నాలుగు వందల కళ్ళజోడు నాయునందనుడు అంగుళీయం అందించినట్టు అందించిన పోర్టర్‌కి మీరిచ్చింది రెండా! నేనైతే ఖరదైనా ఇచ్చి ఉందును. పచ్చేక నేత్రదానం కాదు. బ్రతికుండగా నేత్రదానం చేసినత్యాగశీలి. ఇంకో పదైనా యిచ్చుందండి అని అడక్కుండా సర్వం త్యజించిన సాధువులా ఎలా వెళ్ళిపోయాడు!" నా ప్రక్క ఆసామీ గబ గబ గేటు దగ్గరకు పరుగెత్తికెళ్ళి, ఆ పోర్టరు వెళ్ళినవైపే చూస్తూ నిలబడ్డాడు. రైలు కదిలింది. జిరాన్‌గాడు చిన్న తిక కొని తెచ్చుకున్నాడు. కళ్ళజోడు దొరికిన నేను మంచిది ఇక వాడి దంపుడు తప్పింది.

తాడేపల్లిగూడెం వచ్చింది. వాడికి చెప్పకుండా మాసుకొంటూ దిగిపోయాం. తిరుగు ప్రయాణానికి టిక్కెట్లు రిజర్వు చేశాము. రైలాన్‌కి ఇద్దరికీ రెండొందలు. ఆదేరాత్రి

తొమ్మిదింటికి మా తిరుగు ప్రయాణం తాడేపల్లిగూడెంనించి పెంటపాడుకి దూరం మూడు కిలోమీటర్లు. మా మరదలింటికి వచ్చేశాం. మా మరదలు, ఆమె ముగ్గురు ఆడపిల్లలు, సంతోద్ధారకుడు సురేష్ మా రాకకి అమితంగా ఆనందపడిపోయారు. మానద్దకుడు స్నానాలగదిలో ఉన్నాడు. మా ఇద్దరికీ వాళ్ళ పిల్లలు 'టీ' అందించి వెళ్ళిపోయారు. మామరదలు సురేష్‌కి ఏదో కూరలు తెమ్మని పురమాయిస్తోంది.

'కళ్ళజోడు షార్పు యిక్కడ అపేరుగమక 'సుబ్బులు హెచ్చరించింది 'అనకండి లోకువ'. 'ఆ సంచిలో స్వీట్సు పేకెట్ ఆ టేబుల్ మీద పెట్టేయక పోయావా' అన్నాను. 'జ్ఞాపకం ఉంది మరిదిగారు, మా చెల్లెలు ఉండగా యిస్తాను. లేకపోతే మనం తెచ్చినట్టు తెలియదు.' సుబ్బులు అంది. స్వీట్లు పట్టుకెళ్ళడంలో ఇంత లౌక్యమా?

మా పినోరయాణం విజయవంతం. మధ్యాహ్నం విందు ఎంత మధురం! పిన్నాపాటి అక్కచెల్లెళ్ళు తనివి తీరా మాట్లాడుకొన్నారు. మాతోడల్లుడూ, నేను ఏవో ఉద్యోగసంబంధమైన మాటమంతిలో పడ్డాం. ఆ రాత్రికే ప్రయాణం పెట్టుకున్నందుకు దంపతులిద్దరూ విస్తారంగా మాట్లాడేరు.

రాత్రి ఏడైయ్యింది గోడగడియారంలో. అన్నంవడ్డించేయమన్నాం. ప్లేట్లు టేబుల్ విందుగా నోరూరించే కూరలతో పెట్టేశారు అమ్మాయిలు. పవర్ కట్.

'ఈ పవర్‌కట్, హైవాయ్ చెప్పితాడు ఎప్పుడు తెలుతాయో చెప్పలేం' అంది మా మరదలు మాలతి. కొవ్వొత్తులు రెండుతెచ్చి పిల్లలు ఆ టేబుల్‌మీద తావడం చేశారు. మీ రోగం యిలా ఉందా అని అప్పుడే హోరుగాలికి, ఉన్నాకాస్త వెలుగు అంతర్ధానమైయ్యింది. ఆ చీకట్లోనే తినేస్తున్నాం. ఎవరం ఎవరి ప్లేట్లలోని తింటున్నామో తెలియదు.

'అక్కా! ఆగండి ఫోం చేద్దురుగాని. కరెంటు వచ్చేస్తుంది.' మాలతి అంది

'మేము ఆగుతాం. కాలం ఆగొద్దూ? గౌతమి తొమ్మిదింటికే ఏమిటీ ఆ తినడం ఆపేరూ? ఏదో లాగ తినండి" అని నన్ను తొందరచేసింది సుబ్బులు. హోరుగాలికి తోడైంది వర్షం. అంతా యింతా వర్షమా? కుండపోతగా గుమ్మరిస్తోంది. అసలే గుండెల్లో గౌతమీ, గోదావరి డబుల్ ట్రైన్‌మీద ధణ ధణ కొట్టుకుంటూ పరుగెడితావుంటే ఆ ఇంట్లో మా దుర్గతి మీద జోకుల జల్లులు. నీమ మిరపకారం వంటికి పూసినట్టయ్యింది మాకు. భగ భగ మండే కమ్మరి కొలిమిలోకి విసిరినట్లైంది.

మా తోడల్లుడు సురేష్‌ని పిక్షాతెమ్మన్నాడు. ఆ ఊళ్ళో ఆటోల్లేవు. సురేష్ దౌడుతీశాడు. వాడితో పాటు వాన చినారేకు షీటుల్లా పడిపోతానే ఉంది. ఏమిమిది కావస్తున్నది. గౌతమి తాడేపల్లిగూడెం ఎర్రైనలే

తొమ్మిదిన్నరకి. సురేష్‌రిక్షాకి ఎదురు చూస్తున్నాం. మా ఇద్దరి ముఖాల్లో కాటేస్తే నెత్తురు చుక్కలేదు. మనస్సులో ఉరికంబం మీద నిలబెట్టినట్టుంది. వెళ్ళిన సురేష్ఎంతకీ రాడు!

'నాన్నగారూ! నాన్నగారూ! సురేష్ పిలుపు. మా ఇద్దరి గుండెల్లో ఎంతో ఓదార్పు. ఆకస్మాత్తు కాంతిలో మా ముఖాల్లో మెరుపులకాంతి. మా మాలతి స్పష్టంగా చూసింది.

'ఏం రాబాబూ! రిక్షాతెచ్చి పుణ్యంకట్టుకున్నావ్!' అంది వాళ్ళ పెద్దమ్మ.

'రిక్షాలులేందే! ఉండటానికి ఉన్నాయి' అన్నిటినీ ఒక పెద్దపాకలో పెట్టి రిక్షావాళ్ళు ఇళ్ళకు పోయారంట.

'ఇదేం కర్మరా ఇంత దిక్కుమాలిన రోజైయ్యిందేమిటిరి?' అంది సుబ్బులు ఏడవబోయి మానుకుంటూ. సురేష్ తడిసి ముద్దైన బట్టలు పిండుకుంటున్నాడు. చలికి పికిలి పిట్టలా వణుకుతున్నాడు. అసలే అర్భకుడు!

ఇక ఆగలేక పోయాం. ఇద్దరం సామానుతీసుకొని నిలబడ్డాం వాన జోరుతగ్గలేదు.

'అక్కా! ఎలా వెళదామని?'

'టిక్కెట్లు రిజర్వు అయినయ్! పైగా రెండొందలు పోసికొన్నాం. అదైన ముక్తి సెషన్‌లో వెంచితిని, మళ్ళా రిజర్వేషన్ ఇప్పట్లో దొరకదు. ఈ కారణాలు మా కాళ్ళకు కార్లై పరుగెత్తిస్తాయి. మాలతి ఇంకేం మాట్లాడకు' అన్నాను. అంతా నవ్వేరు. ఆ నవ్వులో సానుభూతి మిళితమైపోయింది.

నడిచి సెంటుపాదు సెంటర్‌కొచ్చాం. అదృష్టం! ఒక అస్థిపంజరం ఖాళీరిక్షా లాక్కొస్తోంది.

'రిక్షాకడతావా?' ఇద్దరం ఒక్కసారే అడిగాం.

'ఎక్కడికి?' అస్థిపంజరం నీరసంగా అడిగింది.

'తాడేపల్లిగూడెం రైలుస్టేషన్‌కి' అందుకుంది సుబ్బులు.

'ఒకళ్ళా? ఇద్దరా?' రిక్షావాడికి మా అవసర అర్థికరూపంలో రాబట్టాలన్న అవకాశం దొరికిపోయింది.

'పదికి తక్కువరాను' అని రిక్షాలాగుపోతున్నాడు.


'అగు మేం కాదంటేగా?'

రిక్షా ఆపేడు. వాడి అయాసం ఈదురుగాలి హోరుని మించి వినబడుతుంది.

'అవో! వస్తాదు రిక్షావాడు దొరికేడురా దేవుడా!' పైకి అన్లేదు. మనస్సులో అనుకున్నాం. అంటే ఇంకేమైనా ఉందా?

నెమ్మదిగా రిక్షాలో కూచేశాం. తిన్నగా రిక్షాని వాడు తాటాకుపాకలోకి తిప్పేసుకెళ్ళాడు. మేం ఇద్దరం పాలిపోయిన ముఖాల్తో ఉన్నాం. తడిసిన జేబులోంచి బీడీతీసి. కళ్ళకొట్టు తీరిగ్గా ముట్టించాడు. తాపీగా బీడీని పీలుస్తున్నాడు. మా గుండెని రంపాలు చేసి రక్తం





ఉత్తర ప్రదేశ్‌లోని ఫరీదాబాద్‌లో ఓ మురికివాడ సమీపంలో ఉన్న నర్సింగ్ హోమ్ ప్రత్యేకత ఏమిటో చూడండి.

డా. మూర్తి స్థాపించిన ఈ నర్సింగ్‌హోంకి అక్కడ వాడలో ఉన్న స్త్రీలందరూ ప్రసవించడానికి వస్తారు. గత 5 సం.లుగా ఈ నర్సింగ్ హోంలో ఒక్క మగశిశువు పుట్టలేదు. మురికి వాడలో నివసించే ప్రతి గృహిణీ కాన్పుకి ఇక్కడకు రాకుండా మరే నర్సింగ్‌హోంలోనూ జాయిన్ కాదు.

మరి అన్ని వందలమంది మహిళలకు ఒక్క మగ శిశువు జన్మించకపోవడం ఆ డాక్టర్‌తోపాటు అందర్నీ ఆశ్చర్యచకితుల్ని చేస్తుంది.

పీకుతున్నట్టు ఇద్దరం వేదనపొందుతున్నాం.

'ఏం బాబూ! రిక్షాని ఇక్కడ కుదేశావు. పైగా బీడీముట్టించావ్? మేం వెళ్ళాల్సింది గౌతమి ఎక్స్‌ప్రెస్‌కని చెప్పాంగా." అన్నాను.

'నువ్వడిగిన పది ఇస్తానన్నదెందుకు?' సుబ్బులు మాటలో సన్నపాటి రంకెఉంది. వాడు ఉలకడు. పలకడు. ఆరిన బీడీకేసి నిమ్మగ్గా చూస్తున్నాడు. 'ఏం? రిక్షాఅబ్బీ! మూడు కిలోమీటర్లెళ్లాలి. ఇద్దర్ని లాగి రిక్షాతొక్కాలి. ఏమిటలా స్థిమితంగా కూర్చున్నావ్? నీకు పది ఇస్తానన్నదెందుకూ?' కొత్త కసిరాను.

'ఎల్దారెల్దారి వాన తగ్గాలా? వార్దా?'

'వానతగ్గేదాకా ఉంటే గౌతమి ఉంటుందా! చెప్పు?'

మా ఆకారాలు అగ్గిపుల్ల వెలిగించి మరీ చూశాడు.

'ఈ వానలో నావల్ల కాదండి. లైట్లు లేవు. చీకటి. కన్నుపొడుచుకున్నా ముందేముందో అనడం లేదు. మరేమో రిక్షా నాగ మంటారేటండీ?' చచ్చేవాడి అభిమానులుగులా ఉంది వాడి సమాధానం. ఓపిక లేక ఒకస్తంభానికి జారబడ్డాడు.

'అదుగో పోలీస్‌స్టేషన్. సెంట్రీని పిలిచి చెప్పనా? యస్.ఐ. నా చెల్లెలి కొడుకు' అని దబాయించాను.

ఆదెబ్బకి రిక్షా ఇవతలికీడ్చాడు.

ఇద్దరం పేటికొట్లాల్లా రిక్షాలోకి జంప్ చేసి కూర్చున్నాం.

రిక్షాతొక్కటంలేదు. లాగుతున్నాడు. ఏం చేస్తాడో?

రోడ్డుమీద నీళ్ళు మోకాళ్ళదాకా ఉన్నాయి. ఎంతో నేర్పుగా లాగేడు. కారుగాని, లారీగాని వస్తావుంటే రిక్షాని ఆపేస్తున్నాడు. ఇంతవరకూ తొక్కలేదు. వాచి చూశాను. ఇంకన్నరనై నిముషాలే ఉంది గౌతమి ఎరైవల్‌కి. యింకాలాగుతూనే ఉన్నాడు. వీడు ఇక తొక్కడు కాబోలు! అనుకున్నాను.

రిక్షా ఆపు అరిచాను. రిక్షా ఆపి నావంక భీతితో చూస్తున్నాడు.

"నువ్వు రిక్షాలో కూచో నేను లాగుతాను" వినయంగా అన్నాను.

'అమ్మో! అమ్మగారి నక్కనే!'

'తప్పులేదు. ఆమె నదుమది కాదు. నెక్కు అమరం వారి. వార ఫలితాల్లో రాయనే రాశారు. ఎక్కు'. నాదేక్కాడు.

'మాయదారి గోల!' సుబ్బులు పిరకొంగు ముక్కుకి అడ్డం పెట్టుకొని అమ్మ నదుముంది. నాకు లాగడం కుదర్లేదు. రిక్షాసైడుకాలువలో పడబోయింది. రిక్షావాడు దూకేడు. మా గురించికాదు. రిక్షా కోసం.

గౌతమి గంట వినబడింది. వాడికి పది యిచ్చి, సామానుతో ప్లాట్‌ఫారం మీదర్దాం. కంపార్టుమెంట్ ఎక్కి మా రిజర్వుడు సీట్లలో చతికిల బడ్డాం. పోయిన ప్రాణం బొందిలోకి యిప్పుడు జారబడ్డట్టైయ్యింది! 'దేవుడా! వాళ్ళద్దరి ప్రయత్నం ఫలించేలా!' అన్నాను. కంపార్టు మెంట్‌లో నవ్వుమాలిన ముఖాల్లో నవ్వు. ఆ నవ్వులో ధ్వనితేదు."